గాయత్రీ మంత్రాలు - దేవతలు - ముద్రలు




సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్,3వ లైను,కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

గాయత్రీ మంత్రాలు - దేవతలు - ముద్రలు

01. గణేశ గాయత్రి:

సుముఖమ్




ఓం ఏకదంష్ట్రాయ విద్మహే, వక్ర తుండాయ ధీమహి,
తన్నోదంతిః ప్రచోదయాత్.

గణేశుడు సఫలత్వ శక్తికి అధిష్ఠాత. అందులకే ప్రతి శుభ కార్యం గణపతి పూజతో ప్రారంభం చేయబడుతుంది. తద్వారా తత్కార్యం సఫలమవుతుంది. ఇతడు వినాయకుడు. సఫలత్వ ప్రదాయకుడు. బుద్ధి, జ్ఞానాలను ప్రసాదిస్తాడు.

02. నృసింహ గాయత్రి:

సంపుటమ్




ఓం ఉగ్రనృసింహాయ విద్మహే వజ్రనఖాయ ధీమహి,
తన్నోనృసింహః ప్రచోదయాత్.

నృసింహ భగవానుడు పరాక్రమ శక్తికి అధికారి. పురుషార్థ, పరాక్రమ వీరత్వ, ధీరత్వ, విజయాలను ఈ దేవుడు ప్రసాదిస్తాడు. పిరికితనం, ఆటంకాలూ దూరంచేసి అపజయ, దురాక్రమణల నుండి ఈ దేవుడు సాధకులను సంరక్షించి శత్రువులను సంహరిస్తూ ఉంటాడు.

03. విష్ణు(దేవుడు) గాయత్రి:

వితతమ్




ఓం నారాయణాయ విద్మహే, వాసుదేవాయ ధీమహీ,
తన్నోవిష్ణుః ప్రచోదయాత్.

విష్ణుదేవుడు పాలన శక్తికి అధిష్ఠాత. సమస్త ప్రాణులను పోషించునట్టి జీవ రక్షకుడు. సర్వ జీవులనూ సంరక్షించి ఆ జీవికను ప్రసాదిస్తాడు.

04. శివ గాయత్రి:

విస్తృతమ్



ఓం పంచవక్త్రాయ విద్మహే మహాదేవాయ ధీమహి,
తన్నోరుద్రఃప్రచోదయాత్.

శివదేవుడు కల్యాణ శక్త్యధికారి. జీవులకు ఆత్మ పరాయణత్వాన్ని, సర్వవిధ కల్యాణ శక్తులనూ ప్రసాదించి అనిష్ట పతనాల నుండి రక్షిస్తుంటాడు.

05. కృష్ణ గాయత్రి:



ద్విముఖమ్


5

ఓం దేవకీ నందనాయ విద్మహే వాసుదేవాయ ధీమహి,

తన్నః కృష్ణః ప్రచోదయాత్.

కృష్ణ భగవానుడు యోగశక్తికి అధిష్ఠాతయై ప్రాణులకు కర్మయోగ, అత్మ నిష్ఠలను, అనాసక్తి, వైరాగ్య, సద్‌జ్ఞాన, సౌందర్య సరసత్వాదులను ప్రసాదిస్తాడు.

06. రాధా గాయత్రి:



త్రిముఖమ్

6

ఓం వృషభానుజాయై విద్మహే, కృష్ణ ప్రియాయై ధీమహి,

తన్నోరాధా ప్రచోదయాత్.

రాధాదేవి ప్రేమశక్తికి అధిష్ఠాత్రి. భక్తులకు యథార్థమైన ప్రేమభావాన్ని కలుగజేసి అసూయా ద్వేష భావాదులను దూరం చేస్తుంది.

07. లక్ష్మీ గాయత్రి:



చతుర్ముఖమ్


7

ఓం మహాలక్ష్మ్యై చ విద్మహే విష్ణుప్రియా యై ధీమహి,

తన్నో లక్ష్మీః ప్రచోదయాత్.

లక్ష్మీదేవి ధనవైభవ శక్తులకు అధిష్ఠాత్రి. ఉపాసకులకు ఈమె ధన, వైభవ, ఐశ్వర్య, సంపత్, పదవీ, యశస్ ఆది సమస్త ప్రకారాలైన భౌతిక సుఖ సాధనాలనూ ప్రసాదిస్తుంది.

08. అగ్ని గాయత్రి:



పంచముఖమ్

8

ఓం మహా జ్వాలాయ విద్మహే అగ్నిదేవా య ధీమహి,


తన్నో అగ్నిః ప్రచోదయాత్.

అగ్నిదేవుడు తేజఃశక్తికి అధిష్ఠాత. ఉష్ణత్వం, తేజస్సు, ప్రకాశం, శక్తి, సామర్థ్యాలను ప్రసాదిస్తూంటాడు.

09. **ఇంద్ర గాయత్రి:**

ఓం సహస్ర నేత్రాయ విద్మహే వజ్ర హస్తాయ ధీమహి,
తన్నో ఇంద్రః ప్రచోదయాత్.

షణ్ముఖమ్



9

ఇంద్రదేవుడు రక్షాశక్తికి అధిష్ఠాత. రోగ అనిష్ట, ఆక్రమణ, హింసక, చోర, శత్రు, భూత ప్రేతాదుల నుండి రక్షిస్తాడు.

10. **సరస్వతీ గాయత్రి:**

ఓం సరస్వత్యై విద్మహే బ్రహ్మపత్న్యై ధీమహి,
తన్నో దేవీ ప్రచోదయాత్.

10)




అధోముఖమ్

సరస్వతి జ్ఞానశక్తికి అధిష్ఠాత్రి. జ్ఞాన, వివేక, దూరదర్శిత్వ, బుద్ధిమత్తా, విచారశీలాదు లను ప్రసాదిస్తుంది.

11. **దుర్గా గాయత్రి:**

ఓం గిరిజాయై విద్మహే శివప్రియాయై ధీమహి,
తన్నోదుర్గా ప్రచోదయాత్.

వ్యాపకాంజలికమ్



11

దుర్గాదేవి దమనశక్తికి అధిదేవత. సమస్త విఘ్నబాధలపై విజయాన్ని ప్రసాదిస్తూ దుష్టులను, శత్రువులనూ నాశనం చేస్తూ భక్తులకు సమస్త ప్రకారాలైన శక్తి సామర్థ్యాదులను ప్రసాదిస్తుంది.

12. **హనుమద్ గాయత్రి:**

ఓం అంజనీసుతాయ విద్మహే వాయుపుత్రాయ ధీమహి,
తన్నో మారుతిః ప్రచోదయాత్

శకటమ్




12

హనుమంతుడు నిష్ఠాశక్తికి అధికారి. తన ఉపాసకులకు భక్తినిష్ఠ, కర్తవ్య పరాయణత్వము, విశ్వాసము, నిర్భయత్వము, బ్రహ్మ చర్యపాలనా శక్తినీ ప్రసాదిస్తాడు.

13. పృథ్వీ గాయత్రి:


ఓం పృథ్వీ దేవ్యై విద్మహే సహస్రమూర్త్యై ధీమహి,
తన్నః పృథ్వీ ప్రచోదయాత్.


యమపాశమ్
13

పృథ్వీదేవి ధారణశక్తి దేవత. ప్రాణులకు గంభీరత్వాన్ని, క్షమాశీలాన్ని, ధైర్యాన్ని, దృఢత్వాన్ని, సహిష్ణుతను, భారవాహకతను, నిరంతరత్వాన్ని ప్రసాదిస్తుంది.

14. సూర్య గాయత్రి:

ఓం భాస్కరాయ విద్మహే దివాకరాయ ధీమహి,
తన్నః సూర్యః ప్రచోదయాత్.


గ్రథితమ్
14

సూర్యదేవుడు ప్రాణశక్తి అధిష్ఠాత. తన ఉపాసకులకు ఇతడు ఆరోగ్యాన్ని, దీర్ఘ జీవనాన్ని, ప్రాణశక్తిని, వికాసాన్ని, తేజస్సునూ, ఉష్ణత్వాన్ని ప్రసాదిస్తాడు.

15. రామ గాయత్రి:


ఓం దాశరథాయ విద్మహే సీతావల్లభా య ధీమహి,
తన్నో రామః ప్రచోదయాత్.


సన్ముఖోన్ముఖమ్
15

శ్రీరాముడు మర్యాద శక్తికి అధిష్ఠాత. ధర్మము, మర్యాదాశీలము, సౌమ్య సంయమ, మైత్రీ, ప్రేమభావ, ధీరత్వ తితిక్షాది గుణాలనూ శక్తులనూ ప్రసాదిస్తాడు.

16. సీతా గాయత్రి:


ఓం జనక నందిన్యై విద్మహే భూమిజా యై ధీమహి,
తన్నః సీతా ప్రచోదయాత్.


ప్రలంబమ్
16

సీతామాత తపశ్శక్తికి అధిష్ఠాత్రీ దేవి. నిర్వికారంగా, పవిత్రభావంతో తపోనిష్ఠులనుగా తనభక్తులను ఈమె తయారుచేసి ఆధ్యాత్మికోన్నతి మార్గం మీదకు ప్రేరితులను చేస్తుంది.

17. చంద్ర గాయత్రి:


ఓం క్షీర పుత్రాయ విద్మహే అమృత తత్త్వాయ ధీమహి
తన్న శ్చంద్రః ప్రచోదయాత్.



చంద్రదేవుడు శాంతి శక్తికి అధిష్ఠాత. చింతా, శోక, క్రోధ, ప్రతిహింస, ఉద్విగ్నతా, నిరాశా క్షోభ మోహ లోభ తృష్ణాది మానసిక వికారాలను శాంతింపజేసి ఆశాశాంతులను ప్రదానం చేస్తాడు.

18. యమ గాయత్రి:

ఓం సూర్య పుత్రాయ విద్మహే మహాకాలాయ ధీమహి
తన్నోయమః ప్రచోదయాత్.



యమ దేవుడు కాలశక్త్యధిష్ఠాత. సమయాన్ని సదుపయోగంచేసి మృత్యువుకు భయ పడకుండ ఉండునట్లు చేస్తాడు. స్ఫూర్తి, జాగరూకత్వాది శక్తులను ప్రసాదిస్తాడు.

19. బ్రహ్మ గాయత్రి:


ఓం చతుర్ముఖాయ విద్మహే హంసారూఢాయ
ధీమహి తన్నోబ్రహ్మః ప్రచోదయాత్.



బ్రహ్మదేవుడు సృష్టి శక్తికి అధిష్ఠాత. సృష్టిరచన, ప్రత్యేక జడ చేతన పదార్థాలను సృష్టించి వర్ధిల్లజేయునట్టి శక్తిని ప్రసాదించువాడు.

20. వరుణ గాయత్రి:

ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ
ధీమహి తన్నోవరుణః ప్రచోదయాత్.



వరుణ దేవుడు రస శక్త్యధికారి. భావుకత్వ, కోమలత్వ, సరసత్వ, దయాళుత్వ, ప్రసన్నతా, మధురత్వ, కళాప్రియత్వాది భావాలను హృదయంలో ప్రాదుర్భవింప జేసి ప్రవహింపజేసి ఆనందాను భూతులను ప్రసాదిస్తాడు.

21. నారాయణ గాయత్రి:

ఓం నారాయణాయ విద్మహే వాసు దేవాయ ధీమహి
తన్నో నారాయణః ప్రచోదయాత్.

నారాయణుడు ఆదర్శ శక్తికి అధిష్ఠాత. శ్రేష్ఠత్వ, మహత్వాకాంక్ష ఉత్కృష్టత, దివ్య గుణ, ధర్మ స్వభావ, నిర్మల సచ్చరిత్రత్వ, శుభకర్తృ శీలత్వాదులను ప్రసాదిస్తాడు.

సింహక్రాంతమ్




21

22. హయగ్రీవ గాయత్రి:

ఓం వాగీశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి
తన్నో హయగ్రీవః ప్రచోదయాత్.

హయగ్రీవ భగవానుడు సాహస శక్తికి అధిష్ఠాత. ఉత్సాహాన్ని, నిర్భయత్వాన్ని, సాహసాన్ని, వీరత్వ, శౌర్య, ధైర్య పురుషార్థ, సంఘర్ష శక్తులను ప్రసాదిస్తాడు.

మహాక్రాంతమ్




22

23. హంస గాయత్రి:

ఓం పరమహంసాయ విద్మహే మహా హంసాయ ధీమహి
తన్నో హంసః ప్రచోదయాత్.

హంసదేవత వివేక శక్తికి అధిష్ఠాత్రి. హంసయొక్క క్షీర నీర వివేకం జగత్ ప్రసిద్ధమైనది. సదసద్వివేకాన్ని, దూరదర్శిత్వాన్ని, సత్సంగతిని, ఉత్కృష్టాహార విహారాన్ని, ఉజ్జ్వల యశస్, సంతోషాది గుణాలను ఈ దేవత ప్రసాదిస్తుంది.

ముద్గరమ్




23

24. తులసీ గాయత్రి:

ఓం శ్రీతులస్యై విద్మహే విష్ణు ప్రియాయై ధీమహి
తన్నో బృందా ప్రచోదయాత్.

తులసీ దేవి సేవాశక్తికి అధిష్ఠాత్రి. సత్కార్యాలలో ప్రేరణ, ప్రాణిమాత్రులను సేవించాలన్న ప్రవృత్తి, ఆత్మశాంతి, పరదుఃఖ నివారణ, పవిత్రత, నిష్ఠాదిఫలాలను ప్రసాదిస్తుంది.

పల్లవమ్



24

– = – = –


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)